No. M. 2530

సం॥ చందా రు॥ 4-0-0



నెల్లూరు జిల్లా జమీందారీ రైతు సంఘపక్షమున

ప్రతి ఆదివారము ప్రకటింపబడును.

సంపుటము ౧ | 4-5-30 | సంచిక 8

కృషీవలుఁడు.

ఇరవులఁ జూపులంపఁ జరియించి తమోహరైక దక్ష భా
స్కర కిరణాలి నీమృదులకాయ్య సవర్ణమయంబు చేసె ని
ద్దుర నిఁకనైన మాని వెలిదోఁటము బీళ్లను నాలమంద, ని
త్తిత్తిఁ దఱిదీఱచేయుము బుడంబుడఁగమ్మనుమంచు పచ్చికల్.

ఓ యువహాలిక! యెంత ప్రొద్దాయెఁ జూడు
మింత నిదురేల? హాళికైగొంతు రాఁడు
లేఁగ యాదూడ పలుపును లాఁగికొనుచు
నఱచు చున్నది "యం భయంభా" యటంచు.

పొదుగు నిండుగఁ జాల్చేపి గుములు త్రెంపి
దూడకై దొడ్డిగోడ రావాడి దాఁటెఁ
దఱిపి పెయ్య; యింకేల మాంద్యముగఁ బొదలె?
లెమ్మనిద్దుర; పాల్పితుఁ దెమ్మ చెంబు.

బిట్టుగఁ బువగ నన్నంబుఁ బెరుగుఁ గుడిచి
దొడ్డ వడలించుచున్నాఁడు గిడ్డి గములఁ
గమ్మఁ గుట్టిడ; లేదూడ లమ్మలకును
బరుగు లిడనీక కట్టుము పలుపు వెట్టి.

చెమరు ముత్యాల్ చెక్కి, క్రొం జెదరి జాఱ
మద్దుచన్నులు పయ్యెద యురి పెమాడఁ,
గాజనీలాలు మధుర నిక్వణము లొలయ
దధి మధించెదు కాంతి గీతములు వినవొ?

—:०:—

ఆంధ్ర నాయకుల అరెస్టులు.

—o—

ప్రకాశం పంతులు.

వీరు ఉత్తర సర్కారువారు. విదేశములకేగి బారిస్టరు పరీక్షయందు కృతార్థులై మద్రాసు హైకోర్టులో లక్షలార్జించిరి. మహాత్ముని సహాయ నిరాకరణము వ్యాపించినపుడు తన రాబడినంతయు వదలుకొని మహాత్ముని శిష్యవర్గములో చేరి, అపూర్వ త్యాగమును జూపిరి. వీరు హిందూదేశ నాయకులలో నొకరు. వీరి నిర్భయస్వభావ దేశభక్తికి మహాత్ముడు చాలా మెచ్చుకొనుచుండువాడు. వీరిగొప్ప దనము 28-తేది మద్రాసుబీచిలో జరిగిన మహాజనసభను చూచిన వెల్లడికాగలదు. తనకొమారునికి మశూచకము వచ్చి చాలా అపాయస్థితిని నున్నను వారు మద్రాసులో నడుపుచుండిన సత్యాగ్రహసమరము యెంతయో ప్రశంసాపాత్రముగా నుండెను. అపాయస్థితిలోనున్న కొమారునివదలి 22-వ తేది ఉదయము సముద్రపుటొడ్డున ఉప్పుసత్యాగ్రహము జరిపిన ప్రకాశంపంతులుగారి త్యాగము చిరస్థాయిగా నిలువగలదు.

వీరిని 23-వ తేది పగలు 11 ఘంటలకు మైలాపూరులో స్వగృహమున అరెస్టుచేసి యెగ్మూరులో విచారణజరిపి 1 సంవత్సరము శిక్షవిధించిరి.

వీరిని అరెస్టు చేయునపుడు పుత్రుడు చాలా అపాయస్థితిలోనున్నాడు. ఆరోజు రాత్రి 2,3, పర్యాయములు శ్వాసఆగిపోయి తిరుగా సర్దుబాటు అయినది. ఆస్థితిలో మందహాసముతో జైలుకేగినాడు.

ఆంధ్రులలో ఆంధ్రోద్యమ నూతనవ్యాపకులు మొదలైనపుడు అరవసోదరుల నిరుత్సాహము ప్రతికూలమును చూచిన ఆంధ్రులకు యింగ్లీషు దినపత్రికయున్నగాని ఆంధ్రులు తలయెత్తలేరని అందరును ఆలోచించి కార్యభారమునకు ఏనొక్కరు లేమినిజూచి "స్వరాజ్య" ఇంగ్లీషు దినపత్రికను స్థాపించి దానికి 4 లక్షలవరకు తనడబ్బును పెట్టి పోరుపానికి అష్టకష్టముల ననుభవించుచుండినాడు. అట్టిమహానాయకుడు నేడు చెరసాల దూరినాడు,

నాగేశ్వరరావు పంతులు.

వీరు కృష్ణజిల్లా, యలకుర్రు వాస్తవ్యులు, ఆరాధ్యులు, మొదట సామాన్య కుటుంబీకులుగానుండి బొంబాయివెళ్లి అమృతాంజనమును చేపట్టి మొదట బొంబాయినుండియే ఆంధ్ర వారపత్రికను స్థాపించి ఆంధ్రదేశమునకు సేవచేయుచుండిరి. తర్వాత మద్రాసునకు మార్చి దానిని దినపత్రికగాజేసి ఆంధ్రులకర్పించిరి. దినపత్రికలో నష్టము వచ్చు[illegible] అమృతాంజనా దాయమునుండి [illegible]లా కొం[illegible]ము నిర్వహించిరి. ప్రస్తుతము [illegible]రి పో[illegible] [illegible]నస్థితికి వచ్చినది. [illegible]మాన పత్రికను కాకినాడ కాంగ్రెసు నాడు వెలువడజేసి అది మొదలు "భారత్ రివ్యూ"కు సమానముగా నడుపుచుండినారు. వీరికి అమృతాంజనములో సం॥ 1కి లక్షరూపాయల వరుమానము వచ్చుచున్నదని ప్రతీతి. వీరు దానమున అపర కర్ణావతారులని ప్రసిద్ధి. సంవత్సర రాబడి అంతయు ధర్మముల క్రిందనే వినియోగపడెడినట. వీరికి యోగ్యతను దేశీయులు, "దేశోద్ధారక" అనియు "విశ్వదాత" అనియు బిరుదముల సమర్పించి చరితార్థులైరి. వీరికి మైలాపూరులో 4,5 లక్షల విలువచేయు బంగళా యొకటియు, తంబుచెట్టివీధిలో 2,3 లక్షల విలువచేయు "ఆంధ్రపత్రిక ఆఫీసు" భవనమొకటియు బెజవాడలో లక్ష రూపాయలలో కట్టించిన "దుర్గావిలాస్" అను భవనమును మరియొక లక్షతో తయారుచేయించిన "దుర్గ కళామందిర" మను సినిమా హాలొకటియు, కృష్ణజిల్లాలో 2,3 లక్షల విలువచేయు భూములును, గ్రామాదులును కలవు. వీరి అడ్వర్టైజ్ మెంటు లేని పత్రికగాని, వీరి విరాళము పొందని సంస్థగాని లేదని ప్రతీతి. వీరి సంపాద్యాన్ని, వీరి దానాన్ని జూచి మహాత్ముడు గూడ నిర్ఘాంతపోయి చలోక్తిగా హేళనచేయువాడు.

ఈ మహోదార ఉప్పు సత్యాగ్రహముకై 21 తేది మైలాపూరులో తన స్వంత భవనము క్రిందిభాగములో దేశసేవికా సేనారచింపదముతో అరెస్టుకాబడి 6 మాసములు కఠినశిక్షకు గురియైనాడు. వీరిని (ఎ) క్లాసు ఖైదీగా చేర్చినారు అనగా స్వంత భోజనము వస్త్రాదులన్ని సదుపాయము లిత్తురు.

గద్దె రంగయ్య నాయుడుగారు.

వీరు ఉత్తర సర్కారువారలయ్యు రైల్వే గూడ్స్ క్లర్కుగా మొదట మద్రాసులో ప్రవేశించి దానినివదలుకొని వ్యాపారముచే కొంత ఆస్తిసంపాదించుకొని కార్పొరేషన్ సభ్యులై ఆంధ్రోద్యమ దినాల్లో ప్రతిసభలో హాస్యరస చక్రవర్తి శనగపల్లి రామస్వామి గుప్తగారితోగూడా వీరొక్కరే దర్శన మిస్తూవుండేవారు. దేశభక్తుడు, త్యాగి, వీరుగూడ 21 తేది స్వగృహమున మద్రాసులో అరెస్టుకాబడి 6 మాసములు కఠినశిక్షకు గురియైనాడు.

డాక్టరుభాష్యం చెట్టియార్.

వీరు తమిళులు మద్రాసు వాస్తవ్యులు డాక్టరు వృత్తి చేసెను, స్వదేశోద్యమమునను చాలాసేవ. ప్రఖ్యాతుల సంపాదించిన వీరుకూడ. వీరును పై యువ్వురితో మద్రాసులో 21 తేది అరెస్టుకాబడి 6 మాసములు కఠినశిక్షను పొందిరి. వీరి ధర్మపత్ని గూడ శాసనోల్లంఘనము చేసినది.

డాక్టరు పట్టాభి.

వీరిది బందరు. బంగాళావిభజనము మొదలు వీరును, కోపల్లి హనుమంతరావుగారును, ముట్నూరి కృష్ణారావు గారును స్వదేశోద్యమున ప్రవేశించిరి వీరికృషికి సంబంధించినదే "ఆంధ్రజాతీయ కళాశాల" దీనికి హనుమంతరావుగారు ఆచార్యులుగా ప్రాణసమర్పణము చేసిరి. కృష్ణాపత్రికను ఋషిపుంగవుడు ముట్నూరి కృష్ణారావుపంతులు స్వీకరించి ఆంధ్రదేశాన్ని వెదజల్లుచున్నాడు.

ఇక వీరన్నదో వీరు ప్రవేశించని ఉద్యమమే లేదు. ఆంధ్రోద్యమానికి పై ముగ్గురును ముఖ్యులై ఆకాలములో పట్టాభి ప్లాటుఫారమెక్కాడంటే అతనిశక్తికి యెదురులేదన్నట్టే. లోపల యిష్టములేకపోయినా శత్రుప్రభువులు పట్టాభినోటినుండి ఆహా యనవలసినదే: ఆంధ్రరాష్ట్రానికి ప్రశ్నలకు సమాధానమంటే పట్టాభి చెప్పాలె అతని [illegible] పెదవులమీదవుండే యిన్ఫర్ మేషనే అన్ని ముందుకు తెచ్చింది- ఆంధ్రోద్యమము, ఆంధ్రరాష్ట్రము, ఆంధ్రవిశ్వవిద్యాలయము, ఆంధ్రజాతీయకళాశాల, ఆంధ్రబ్యాంకు, ఆంధ్రయిన్సూరెన్సు కంపెని- అతని యొక్క కృషిఫలితా లేనంటే, ఆంధ్రులకు గౌరవము. ఆంధ్రప్రాన్షియల్ కాంగ్రెసు కమిటీని నడిపించుటలో అతను చేసినకృషి అతనిప్రభావాన్ని వెలిగించింది. అరవసోదరులను వెనుకపెట్టుకొని విజయమ్మ పై విషయములో సైంధవుడులాగు అల్ యిండియా కాంగ్రెసుకమిటీలో అడ్డుపడ్డప్పుడు సింహకిశోరంలాగ పట్టాభిలేచి విజయమ్మ నోరుమూయించి నప్పుడు వెనుక కూర్చున్న భగవాన్ తిలక్ మహాశయుడు పట్టాభివీపుతట్టి నప్పుడు సభంతా నిర్ఘాంతపోయి చూస్తుండినది. పట్టాభిసీతారామయ్య గారిసగోత్రు, నిర్యరాష్ట్రాలలో మొదట ఆంధ్రుల పరువుదక్కించినట్టి భోగరాజు పట్టాభిసీతారామయ్యగారే. ఇతని "జన్మభూమి"లోని కలంపోట్లకు జంకనివాడులేడు, విషయం మీద విమర్శన. అతనికి అతనేసాటి. హైందవకాంగ్రెసు మంత్రివర్గమున వీరొకసభ్యులు. పట్టాభిఅంటే మహాత్మునికి చాలాముఖ్యము. ఆ పట్టాభిసీతారామయ్యగారు అరెస్టుకాబడి 1 సంవత్సరము [illegible]ఖైదుచే సత్కరింపబడిరి.

—

ప్రజాశక్తి—జమీందారులు

—o—

పోలవరపు రామబ్రహ్మంగారు వకీలు,

తెనాలి.

జమీందారీ [illegible] ప్రజలు [illegible] గ్రామములు [illegible] ముఖ్యముగా [illegible], పొదిలి తాలూకాలు [illegible] [illegible]

[illegible]

జమీందారీ ఉద్యోగులలో [illegible] ఆరోగ్యము, ఆర్థికము [illegible] [illegible]

[illegible]

[illegible] గ్రామముల ప్రజలు [illegible] అనువది. [illegible]

[illegible] మా జమీందారు [illegible] చేయవలసిన విషయములు కానేరవు.

ఇది యిట్లుండగా: [illegible] మన లోకములకు [illegible] ప్రతి గ్రామమునకును [illegible] ఉండవలయును. జమీందారు [illegible] యుద్యోగస్థుల [illegible] గ్రామముల [illegible] తేదీ 18—4—30 వ గల మన జమీందారీ రైతు పత్రికలో — నెల్లూరు జిల్లా జమీందారీ గ్రామములలో [illegible] అను విషయము [illegible] [illegible]

జమీందారీ రైతులు కొన్ని గ్రామముల వారొక సంస్థగచేరి, తమశక్తి సామర్థ్యములు కేంద్రీకరించి, పరస్పర కష్ట నిష్ఠూర్యములు జర్పించుటకు. నివారణోపాయముల రయుటకు, తరుచుగ సమావేశమగుచుండ వలయును. మహజరు, విన్నపములు, వ్యామోహితులై సుఖనిద్రించు జమీందార్లకు సమర్పించుకొని ప్రయోజనము లేదు. ప్రజాశక్తిని వారు గ్రహించునట్లు—చెవులు గింగురు మనునట్లు చెవులు గుంజి తట్టి లేపవలయును!

దరిశి తాలూకా జమ్మలమడక రేంజి గ్రామ రైతులు 16—10—29 సమావేశమై కొన్ని తీర్మానముల గావించి యున్నారు. అందు వారు వెల్లడించిన యిడుమలు రేంజి గ్రామముల లోనే కాదు. దరిశి పొదిలె తాలూకా అన్ని యూర్లలోను కలవు. దగ్ధ శుష్క స్వరూపము తాండవింపు చుండును. ఏజమీందార్లు చూచి గర్వించునో తోచదు. అనాదినుండి తమసంస్థానము నాశ్రయించి యున్న గ్రామోద్యోగుల, దొలగించి యూరి కొక్కని నిర్ణయించిరి. అందుచే పనిపాటలు లేనివారు తగాదాలను పెంచుటతో పొద్దు పుచ్చుచున్నారు. గ్రామమున నిద్దరు ముగ్గురు కరణములున్నప్పుడే పరిపాలనా పద్ధతి సక్రమమై యుండెను. ఇప్పుడన్నియో కష్ట లధికమైనవి. గుండ్లకమ్మ ప్రాజెక్టు విషయమై జమీందారు గారు జోక్యము కల్గించుకొనలేదు. మహారాజులకు మళ్లీ వసూలును గూర్చి విచారణ ముఖ్యముకాని ప్రజల మొరలు వారికేల. శుష్క బిరుదములకు, దొరల [illegible] వేటలకు, టీపార్టీలకు, [illegible] ముగ పెట్టుదురుకాని [illegible] ములకు ద్రవ్యము

ప్రజాశక్తి విజృంభింప వలయును. ఐక్యకంఠమున గర్జించినచో సైన్యమంచి నిద్రించు రాజాధిరాజులు తెప్పరిల్లి లేచెదరు. ఇదియే తరణోపాయము. ప్రజలలో ఐకమత్యమేగాక, విజ్ఞానమును ప్రబలము కావలయును. ప్రజాసేవాపరాయణులగు విద్యామతులు దీక్షాబద్ధులై ప్రజల యుద్బోధింపవలసి యున్నది. ప్రయత్నింతుము!

—o—

శ్రీ వెంకటగిరి సంస్థానం వారి దుర్భరమైన పన్నులు.

—:o:—

పోలూరు తాలూకులో సూళ్లూరు పేటకు పడమరయందు కాళంగినదిలో యుండు యిసుకను స్వేచ్ఛగా తెచ్చుకొని యెన్నియో పనులకు గ్రామస్థులు వాడుకొను చుండిరి. ప్రస్తుతం పరిపాలించు శ్రీమహారాజావారి దినముల యేటిలో నిరుపయోగముగా దైవ సంకల్పముగా యుండు యిసుకను తెచ్చుకొననీక షుమారు 4 సం॥ నుంచి బండి 1-కి రు 0—0—6 లు చొప్పున వసూలచేయుచున్నారు. రాను రాను గంపెడు యిసుకను పశువుల కట్టుమిట్టకు తెచ్చుకుందామనినను సంస్థానము వారి యుద్యోగులు పొర్లను తట్టను పెరుక్కొని నీవు మా నదిలో వుత్తర్వు లేనిదే యిసుక తీసుకొని పోవుచున్నావు క్రిమినలుకేసు చేస్తామని బెదిరించి వారివారి యిష్టప్రకారం అపరాధ పన్నులను వసూలు చేయుచున్నారు. యీ గ్రామంలోని రైతులు చాలామంది యీ నదిలోని యిసుకను చిన[illegible]తోను బండ్లతో గ్రామము న[illegible] బండి 1-కి రు 0-1-0 తీసుకొని జ[illegible]వాడుక అనాదిగా వున్నది.

ఇటి వారి నోట మన్నుకొట్టినారు. [illegible] మేమన పన్ను విధించినప్పటి నుండి [illegible] తాలూకాకుపోయి వారి అనుగ్రహము పొంది పన్ను ముందుగా చెల్లించి [illegible] తెచ్చి పెట్టుకుందామంటే 2, 3 రో[illegible] అధనము వాయిదా యివ్వరు. లంచము యివ్వనిదేగాని వుత్తర్వులు యివ్వమని తాలూకు అధికారులు బాధించుచున్నారు. యిన్ని కష్టములు పడి వుత్తర్వులు తెచ్చుకుందామంటే యెవరైనా వాయిదా లోపల తోలించుకుందురో, తోలించుకొనరో అనుభవముచేత బీదలు పోయి వుత్తర్వులు తెచ్చుకోవడము మానివేయవలసి వచ్చెను. సంస్థానమువారు యిట్టి అన్యాయమైన పన్నులు విధించుట యందు [illegible]ందు శ్రద్ధ జనసౌకర్యమైన కొంకలు బ[illegible]చేయుచుట యందుగాని చెరువుల [illegible]లు వలు బాగుచేయించుట యందుగాని అంతశ్రద్ధ కనుబడుటలేదు. యిప్పటి[illegible]నా రైతులయందు దయవుంచి ఈవిధమైన అక్రమమైన పన్నులను తొలగించి జన సౌకర్యమైన పనులు చేయించవలయును.

సూళ్ళూరుపేట హాలికుడు.

—o—

—o—

పగులగొట్టి పొయ్యల నార్పి. ఇద్దరు వాలెంటీరులకు ఆరేసి నెలల శిక్ష విధింపబడినది.

—:○:—

గవర్నరు దగ్గరకు రాయబారము.

జస్టిసు పక్ష ప్రముఖులు శ్రీగవర్నరు గారి కోర్కెపై ఉదకమండలము పోయి శ్రీవారితో ప్రస్తుత పరిస్థితులను గూర్చి సమాలోచించి వచ్చిరి.

తమిళ దేశమున సేనాని రాజగోపాలాచారిగారికి 6 నెలల శిక్షవిధించిరి. వేదారణ్యమున వాలెంటీరులు ఉప్పు చేయుచున్నారు.

—○—

మహా స్మరణం.

మహాత్మాగాంధిగారు జలాల్‌పూర్ [illegible]ంతమున వివిధ ప్రదేశములవీక్షించుచు [illegible]పన్యాసముల గావించుచున్నారు.

మాచండునందు గాంధిజీ ప్రబోధమున 5000 కల్లు చెట్లు నరికివేయబడినవి.

—○—

వైస్రాయికి మరియొక జాబు:

మహాత్ముడు వైస్రాయి ఇర్విన్ ప్రభువుగారికి రాజ్యాన్యవిధానమును నిరసించుచు మరియొక జాబు వ్రాయుచున్నారు.

—○—

బ్రాహ్మనేతరుల సహాయము.

బొంబాయి బ్రాహ్మనేతరులు కొందరు గాంధీజీతో సంప్రదించిరి. వారితో ఈ సమరము ఒక్క జాతికి సంబంధించినది గాదనియు అనేక భారతీయ ప్రజలకు సంబంధించినదని గాంధీజీనుడివిరి.

బొంబాయిలో డాక్టరు సవార్కార్ గారికి 3 మాసముల శిక్ష విధింపబడినది. ఇంతవరకు దేశమునందంతటను 1100 మంది సత్యాగ్రహులు చెరసాలకంపబడిరి.

—○—

విదేశవస్త్ర బహిష్కారము.

పండిత మదనమోహనమాలవ్యా గారి ప్రబోధముచే లాహోరు, ఢిల్లి, అలహాబాదు, కలకత్తా మొదలగు నగరములందెల్లెడను వస్త్రవర్తకులు ఒక్క సంవత్సరము విదేశవస్త్రముల దిగుమతి చేయమని దీక్ష బూనిరి. ప్రతి ప్రదేశము నందును స్త్రీ వాలెంటీరులు పికెటింగు గావించుచున్నారు.

—○—

ఇన్ష్యూరెన్సు వారి సానుభూతి.

బొంబాయి నందలి ఈస్టు అండ్ వెస్టు ఇన్ష్యూరెన్సు కంపెనివారు జెయిలుకు పోయి పాలసీల వాయిదాలను చెల్లించకుండు వారికి లెక్కలను చెరసాలనుండి తిరిగి వచ్చు వరకు నిలిపియుంచుటకు తీర్మానించుకొనిరి.

—○—

ఒక వరాసు స్త్రీ సానుభూతి.

మాడే క్లార్ రివెయిరా అనునామె ఇచటి రాజకీయ పరిస్థితులను గమనించుటకు వచ్చి సంచారము గావించుచున్నది. ఈమె కరాది గ్రామమున మహాత్ముని సందర్శించి సంప్రదించినది. ఉద్యమములో చేరవలెనను కొనగా ఆశ్రమము వెడలి స్లేడ్ కన్యను (మీరా బాయి) చూచి రమ్మని గాంధీజీ కోరిరి. ఈమె పరాసు పత్రికలకు యిచటి యధార్థమును వ్రాయుచున్నది.

—○—

పటేలు గారికి అఖండ స్వాగతము.

అసెంబ్లీ అధ్యక్ష పదవికి రాజీనామా నొసంగి నందులకు విఠలబాయి పటేలు గారికి దేశమందంతటను అఖండస్వాగతము జరుగుచున్నది. కలకత్తాకు పోవు మార్గమున పాట్నాయందు వేనకు వేలు ప్రజలు స్వాగతమొసంగిరి.

—○—

ఉత్సవమును పోలీసు చెదరగొట్టుట.

కలకత్తా యందు పటేలుగారికి అద్వితీయమైన స్వాగతము జరిగినది. ఇంతటగుంపు మహాత్ముని స్వాగత విషయములందు దప్ప చూడలేదు. అతి నెమ్మదిగా ఉత్సవము హౌరా స్టేషను నుండి వదలి పోయినది. మార్గ మధ్యమున పోలీసు దళము వచ్చి లాఠీలతో ప్రజలను మోది గుంపును చెదరగొట్టిరి. చాల మందికి దెబ్బలు తగిలినవి. అందుండిన మదన మోహన మాలవ్యాగారి కుమారుడు పండిత గోవింద కాంతమాలవియా గారికి గూడ దెబ్బలు తగిలినవి.

—○—

పోలీసు దౌర్జన్యము.

నెల్లూరుజిల్లా కావలి తాలూకా తుమ్మలపెంట గ్రామమున ఖాసా సుబ్బరావు, చతుర్వేదుల వేంకటరాఘవయ్యగారు మరి కొందరు వాలెంటీరులు ఉప్పు జేసి తీసికొని వచ్చుచుండ పోలీసువారు వారి వెంబడి కొట్టిరట. సుబ్బరావుగారిని నీటి యందు గూడ ముంచిరి. వీరిద్దరికి కొన్ని దెబ్బలు గూడ తగిలినవి. అయినను 8 సేర్ల ఉప్పు వీరు కొని రాగలిగిరి.

గోగులపల్లెలో మరల ఉప్పుమళ్లను పోలీసుచెడగొట్టిరి.

సూళ్ళూరుపేటలో ఉప్పుకొనిన వారికి చాల మందికి నోటీసు లొసంగబడినవి.

—:○:—

డాక్టరు కిచులూ గారి అరెస్టు.

పంజాబు నాయకులు డాక్టరు కిచులూగారు అరెస్టు చేయబడిరి. ఇంతకు ముందే డాక్టరుసత్యపాలు, డాక్టరు ఆలం గారలు అరెస్టు చేయబడిరి.

మదరాసు నందు 144 సెక్షను ధిక్కరించినందులకు మరి యిద్దరు వాలెంటీరులు అరెస్టుచేయబడిరి. ఒంగోలునందు 4 గురు అరెస్టు చేయబడిరి.

సత్యాగ్రహ వార్తలు వివిధ ప్రాంతములకు, దేశములకు పోకుండా వార్తా నిరోధము గావింపబడినది.

చిత్తూరునుండి మదరాసులో దుర్గాబాయమ్మగారికి పంపిన మనియార్డరును పోస్టు ఆఫీసువారు గ్రహించలేదు.

—:○:—

మహాత్ముని అరెస్టు.
విచారణ యుండదు.

కరడియందు గాంధీ మహాత్ముడు 5 తేది రాత్రి నిదురించుచుండ రాత్రి 1 గంటకు కొందరు పోలీసువారు పోయి మేల్కొలిపిరి. అంత బొంబాయి 1827 సంవత్సరపు రెగులేషన్ ప్రకారం అరెస్టు చేసిరని తెలిపిరి.

—○—

చందాదారులకు విజ్ఞాపన

—:o:—

అయ్యా,

నేటి సంచికతో తమకు 8 ప్రతులు పంపినాము. చందా ధనమును వెంటనే పంపిన యెడల మాకు చాల సాయము చేసినవారగుదురు. తమకును వి. పి. ఖర్చులు తగ్గును. ఈ నెలాఖరులోగా చందా ధనము పంపనివారికి తర్వాత సంచిక వి. పి. గా పంపబడును.

—o— సంపాదకుడు.





పత్రికాశాసన పునః ప్రవేశము.

—:o:—

మన గవర్నరు జనరలుగారు తమకు గల ప్రత్యేకాధికార బలమున పత్రికా శాసనమును మరల ప్రయోగించిరి. ఈ ఆర్డినెన్సు ఏప్రిలు 27 వ తేదినాడు గెజటులో ప్రచురింపబడి అదినమే అమలులోనికి వచ్చినది. అభిప్రాయ ప్రకటనమును నయముగ నిరోధించు నుద్దేశముతో నీ శాసనమును ప్రవేశపెట్టినందులకు సర్కారు వారి పద్ధతుల యెడల నిరసనభావమును చూపుటకై మన దేశమందలి కొన్ని ముఖ్యపత్రికలు తమ ప్రచురణమును మానుకొనినవి. ఢిల్లి, కలకత్తా మున్నగు పట్టణముల యందు పత్రికలు లేనందువలన వార్తలు నయితము సరిగా తెలియుటకు అవకాశము లేకుండపోయినది.

1910 సంవత్సరములో యిటువంటి శాసనము ప్రవేశపెట్టబడినపుడు దేశములో చాలమంది ఆక్షేపించిరి. ఒకరిద్దరు దీనానుమయమున నామోదించినను తరువాత పరిస్థితుల వలన వారు పొరపడితిమని గుర్తించిరి. అధికార దుర్వినియోగమునకు యీ చట్టము చాలవరకు తోడ్పడెను. కడకు 1922 వ సంవత్సర ప్రాంతమున యిట్టి శాసనము అనవసరమని గుర్తింపబడెను. ప్రస్తుత నియమములు సందుండు సంస్కరణముల ప్రవేశానంతరము యీ శాసనము తొలగింపబడెను. అప్పటి నుండి యిప్పటివరకు యిట్టి శాసనమే లేకున్నను దేశమేమియు తల్లక్రిందుగాలేదు.

రాజద్రోహము మొదలగు నేరములకు శిక్షింప దలచినయెడల యీ పత్రికా శాసనముతో అవసరము లేకయే అట్లు చేయవచ్చును, ఇట్టివెన్నియో జరుగుచున్నవి కూడా.

సంస్కరణములు త్వరలో రానున్నవి. ఈ నెలాఖరులోపలనైన మన సైమను నివేదిక వెలువడగలదు. తరువాత రౌండుటేబిలు సమావేశమేర్పరచుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఇట్టిసందర్భములలో సర్కారువారు పరిస్థితుల గుర్తెరిగి చాకచక్యముతో ప్రవర్తించుట మేలు. ఇటువంటి నిర్బంధశాసన ప్రయోగముల వలన రౌండుటేబిలు సమావేశమునకు సముఖులగు నుండువారి సానుభూతినిగూడ సర్కారువారు కోలుపోవలసి వచ్చునేమో!

కాలము విపరీతముగ మారిపోవుచున్నది. నిన్న మొన్నటి వరకు డొమినియను స్టేటసుతో తృప్తిపడియుండెడివారు నేడట్లు తలచుటలేదు. ప్రస్తుతము దేశమునందలి ప్రచారమంతయు శాంతియుతముగ జరుగుచున్నది. పత్రికా ప్రచురణమున కభ్యంతరములు కలిగినయెడల ఒకరినుండి యొకరికి విషయములు తెలియకపోవుటయే కాక వార్తాప్రచారమునందు గూడ నాటంకము కలుగవచ్చును. శాంతిస్థాపనకు తోడ్పడగల మహోన్నతుల పలుకుబడికి, ఉద్యమ ప్రచారమునకు తగిన అవకాశములు తక్కువగుటవలన ఐక్యకంఠరీతి భిన్నవిధములగు భావములకు బలము కలుగవచ్చును. పత్రికలు తీరుగా అందుబాటులో లేకుండుటచే ఆధారములేని వదంతులు వ్యాపించవచ్చును. కడకు కొన్నిచోట్ల అరాజకప్రయత్నముకూడా తలయెత్తవచ్చును.

అట్టి పరిస్థితులు కలుగకుండ వలెనన్నచో, నూతన సంస్కరణముల ప్రవేశమునకు అనుకూలవాతావరణ మేర్పడవలెనన్నచో, రౌండుటేబిలు సమావేశము ఫలవంతము కావలెనన్నచో, అనవసరముగా నిర్బంధమునకు దారితీయు యీ శాసనములను త్వరలో తొలగించుట శ్రేయము. దేశాభివృద్ధి కూర్చువారందరు ఈకార్యమునకు పూనుకొని సర్కారువారికి తగు సలహాలనిచ్చి సాధ్యమైనంత త్వరలో పరిస్థితుల చక్కబరచుటకు తోడ్పడుట ఎన్ని విధముల నావశ్యకము. సర్కారువారు సయితము దూరదృష్టితో యోచించి సంస్కరణములు ప్రవేశపెట్టబడనున్న యీ తరుణమున యీ శాసనముల నుపసంహరించుకొనుచో దేశాభివృద్ధికి శాంతిస్థాపనకు తోడ్పడినవారగుదురు.

—o—

ఉప్పుసత్యాగ్రహము సందర్భమున మన జిల్లాయందలి పరిస్థితులు చాలతృప్తికరముగా నున్నవని చెప్పవచ్చును. వాలంటీర్లు శాంతియుతముగా నున్నను కొన్నిచోట్ల దౌర్జన్యములకు ప్రోత్సాహము కల్పింపబడుచున్నది. మన జిల్లాయందు మాత్రమిట్లు కాక అధికారవర్గము వారు సయితము దౌర్జన్యమునకు తావు నివ్వక చాల జాగ్రత్తతో ప్రవర్తించుచున్నారు. ఈ అనుకూల పరిస్థితులు అధికారులును

పత్రికా శాసన పునరుద్భావము:

—:o:—

వైస్రాయి ఆర్డినెన్సుచే మరల అమలులోనికి తెచ్చుట.

—o—

శ్రీ రాజప్రతినిధి తమకు గల అసాధారణాధికారమును వినియోగించి 1910 సం॥పు పత్రికా శాసనమును తిరిగి ప్రకటించిరి. ఆచట్టము గత నెల 28 వ తేది సోమవారమునుండి అమలులోనికి వచ్చెను.

ఇర్విను ప్రభువు ఇట్లు ప్రకటించిరి.—

1910 లో గావింపబడిన భారత పత్రికా శాసనమును 1922 లో రద్దుచేసిరి.

1922 లో చట్టమును రద్దుచేయునప్పు డెను కొని యుండిన యుద్దేశములు నెరవేరలేదు. మరియు కొన్ని పత్రికల ధోరణి చెలరేగి విప్లవధోరణి హెచ్చిపోయెను.

[illegible]న్నను నా ప్రభుత్వమువారు ముందు జరుగబోవు రాజకీయ సంస్కరణములను చూచుకొని వ్రాయుచున్న పత్రికల విప్లవవైఖరి తగ్గిపోవునట్లు [illegible] ఇంతవరకును యూరకుండిరి. కా[illegible] [illegible]ద్యమము దేశమందు ప్రారంభమైనందున పత్రికాచట్టమును అమలులోనికి పెట్టుట తప్పినదికాదు.

దేశములోని దూరదృష్టిగలవారు ఇప్పుడు బయలుదేరిన అరాజకమును పోగొట్టి దేశమును తిరిగి శాంతిక్రమాభ్యుదయ పథములోనికి మరలించుటలో నాకు తోడ్పడుదురని నమ్ముచున్నాను.

ముఖ్య నిబంధనలు-

1910 వ సంవత్సరపు పత్రికాచట్టము ఇదివరలో యున్నది. ప్రస్తుత స్థితిగతులకు వర్తించు కొన్ని ముఖ్యమైన అధనపు నిబంధనలు చేర్చబడినవి.

పత్రికల ముద్రించు ముద్రణాలయములను ఇతర విషయములను ముద్రించు ముద్రణాలయములను కట్టిన ధరావతును స్వాధీనము చేసికొనుట కధికారము కలదు.

ప్రతి ముద్రణాలయమును ప్రతి పత్రికా ప్రచురణ కర్తయు నిర్ధారితముగ ధరావతు కట్ట నవసరము లేదు. స్థానిక ప్రభుత్వమువారు కోరినప్పుడే గాని ఇప్పుడున్న ముద్రణాలయములు పత్రికాధిపతులు ధరావతు కట్ట నక్కరలేదు. విప్లవోద్యమమునకును శాసనధిక్కారోద్యమమునకును ప్రోత్సాహము కలిగించు [illegible] ప్రస్తుత ము[illegible]ణాలయములనుండి పత్రికాధిపతులనుండి స్థానిక ప్రభుత్వములు ధరావతు కోరవచ్చును.

అమలులోనికి వచ్చు సూత్రములు-

అమలులోనికివచ్చు నాలుగవ క్లాజులో క్రింది సంగతులు కలవు.

పత్రికలను గాని, పుస్తకములనుగాని, ఇతర విషయములను గాని ముద్రించు వానిలో మాటల వలనగాని, సంజ్ఞల వలన గాని, అలంకారముచే గాని, ధ్వనిచే గాని, రాజద్రోహమును పురికొల్పు సంజ్ఞలు గాని, పదములు గాని గల వ్రాతలు ముద్రించు ముద్రణాలయములు.

హత్యలను ప్రోత్సహించుట, ప్రేలుడు పదార్థపు చట్టముల క్రింద వచ్చు నేరములను, యే ఇతర దౌర్జన్యములకు పురికొల్పుట,

ప్రభుత్వమువారి సైన్యము, నావికాదళము, విమాన దళములలోని ఉద్యోగిని గాని, భటుని గాని, వైమానికుని గాని ప్రభుత్వపు కొలువునుండి తొలగించుటకు గాని పోలీసు అధీనరును విముఖుని చేయుట.

చక్రవర్తి మీద గాని, బ్రిటిషు హిందూదేశములో స్థాపించిన ప్రభుత్వము మీద న్యాయ పరిపాలనాధికారుల మీదను; ఆంగ్ల పరిపాలనమునకు లోబడి యున్న సంస్థానాధీశుని గాని, ప్రజలలో వివిధ తెగలకు, ఒకరికి ఒకరికి గాని, పరస్పరము, అసూయలు, ద్వేషము కలిగించుట.

చక్రవర్తియందు గాని, ప్రభుత్వమందు గాని, సంస్థానాధీశుని యందు గాని, అసహ్యత కలిగించుట-

ఏ మనిషినైనను భయపెట్టి గాని, బెదిరించిగాని, అందుమూలమున ఏ మనిషిని గాని, ఆస్తినిగాని, విలువ గల వస్తువులను గాని, లేక న్యాయవిరుద్ధమైన పనులను చేయించుట.

ఎవరిని గాని న్యాయ పరిపాలనమునకు అడ్డు తగులుటకు ప్రోత్సహించుట, శాంతిని ధర్మమును రక్షించుట యందు అడ్డుపెట్టుట, ఇతర నేరములు చేయించుట, భూమి పన్ను చెల్లించకుండ నిరాకరించుట, ప్రభుత్వమువారికి గాని, స్థానికోద్యోగులకు గాని, రేటు, సెస్సు, పన్ను, చెల్లించకుండ, వ్యవసాయము చేసిన భూమి మీద పన్నుగాని, అపుడల చేయించుట, నిరాకరించుట.

ప్రభుత్వోద్యోగి స్థానికోద్యోగి గాని, తన ధర్మమును చేయ కూడదని చెప్పుట, దానిని చేయకుండ నివారింపచేయుట, ఆలస్యము చేయునట్లు చేయుట, ఉద్యోగమునకు రాజీనామా యివ్వవలెనని ప్రేరేపించుట.

దేశములోని ప్రజలలో నొకరి మీద నొకరికి అసూయలు, ద్వేషము కలిగించు వ్రాతలు వ్రాయుట.

ప్రభుత్వము వారి సేనలో గాని పోలీసు దళములో గాని చేరవలసిన వారిని నిరోధించుట, అట్టి దళముల రక్షణ, శిక్షణ, పరిపాలనములను నిరర్థకము చేయుట మొదలగునవి యీ చట్టప్రకారము నేరము లగును.

శాసనధిక్కార ప్రతిఫలము-

ఇట్టి వ్రాతలు పత్రికలలో నున్నయెడల పత్రికలు కట్టిన ధరావత్తును ప్రభుత్వము వారు స్వాధీనము చేసికొందురు.

స్థానిక ప్రభుత్వము వారు ముద్రణాలయ నిర్వాహకునకు తెలియపరచి [illegible] ప్రకటనను జారీ చేసి ధరావత్తును కోల్పోవుటకు గల కారణములను చూపించుచు, ధరావత్తును, పత్రికలను ప్రభుత్వమువారు స్వాధీనము చేసికొందురు.

ఆర్డినెన్సులో 23-వ క్లాజు కొత్తగా చేర్చిరి. దాని ప్రకారం ధరావత్తుకోరినప్పుడు, అట్టి ధరావత్తును కట్టకుండ, ముద్రణాలయమును నడుపుచు; పత్రికలు గాని, పుస్తకములు గాని ప్రకటించినప్పుడు అట్టిదానిని ప్రభుత్వమువారు నోటీసు జారీ చేసి జప్తిచేయ వచ్చును.

ఇందులో హైకోర్టును అప్పీలు చేసికొను అధికారము కలదు. దానిని ముగ్గురు జడ్జీలు విచారింతురు.

మొట్టమొదట కట్టిన ధరావత్తు స్వాధీనము చేసికొన్న తరువాత, తిరిగి నేరము చేసిన యెడల అంతకన్న యెక్కువ సొమ్మును ధరావత్తుగ కోరవచ్చును. అప్పుడు తిరిగి నేరము చేసినయెడల ధరావత్తు సొమ్మును, ముద్రణాలయమును జప్తిచేసి ప్రభుత్వమువారు స్వాధీనము చేసికొనవచ్చును.

—:o:—

కలిమానము

—:o:—

అంగారక సూర్యులు మీన మేషములందుండి వెనువెంట యుదయించుట వలన దుస్సహమగు తీక్ష్ణాతపము కలదు. గాలి విస్ఫుటముగ నడచును. రాత్రులందు మంచు సహితే మదృశ్యమగును. ప్రపంచము శుష్క-భూతమై నిర్జలమగునని శంకింప వలసియున్నది. గ్రామములు అరణ్యములు వీతిహోత్రున కాహుతియగును- జ్వరతాప[illegible] ముగ గోచరించును. సో[illegible] వములును ప్రమద[illegible] గారవల బ[illegible]

పీతిగ్రామమునుండి వచ్చె ఎద్దులు మరింత సంతోషమును పుట్టించును; గాన నీతా లూకా పశువృద్ధియమునకును ముఖ్యముగ నుపకరించగలదు.

ఇంతు బుధజనులు మేమనుకొన నవీనాపస్తుతిలవంతము నది నర్తనమాగ మని పించుకొనును. కాని ఈ దర అశ్వినీత్రయ మందును రోహిణీత్రయ మందును చేర వంకున మేఘాడంబరము లుండునే కాని వర్షమల్పముగను శూన్యముగను గూడ నుండును.

మే 16 వ మొదలు 24 లోపల గురు శుక్రులేక రాశ్యంత లందున్న కార ణమున జలచంద్రకాలములందు అన్నట చటలల్పమధ్యమాధిక వృష్టులు ముహూర్త మాత్ర కాలములందు దృశ్యములగు చుం డును. కొన్ని నదులు కూడ ప్రవహిం చును.

భరణీకార్తికన్న కృత్తిక యందు వర్షము కొంత కనబడుచున్నది.

మొదలి రామకృష్ణసిద్ధాన్తి.
హోరావిలాస్, నెల్లూరు.

—౦—

జాబులు.

—:౦:—

(విశ్వము అభిప్రాయములకు మేము ఉత్తర వాదులము కాము. సం. జ. రై.)

అయ్యా,

తే 19—4—30 దిన స్వతంత్ర పత్రిక ముఖ్యవ్యాసమునందు „అశాంతి" యను శీర్షిక క్రింద వ్రాసిన సంపాదకీయ మును చదివి వారి స్వార్థమునకై ఎంతవారైనను ధర్మాధర్మములనుగమనించ [illegible] జాలక విడిచి యుట్టి [illegible] [illegible]చుని జాలి [illegible] మానము, ఉప్పు సత్యాగ్రహ యుద్ధ మున ఆంగ్లేయులు యెంత ప్రశాంతముగ పోరాడుచున్నారు, అన్ని మండల ములకన్న ఎక్కువ అత్యాచారములు ఏల మున నున్న కన్నుల ముందే గోగుల వర్లేర్ సమ్మెకానట్లున [illegible] ప్రబలి యుండ యింత ధైర్యముతోను, త్యాగ ముతోను, శాంతియుతముగను సాగుచున్న యీ యుద్ధమును గురించియు, శాంతి సైనికుల గూర్చియు, ఒక్క మంచిమాట యైన చెప్పకుండా, భారతీయుల శాశ్వతదాస్యమును [illegible] పలికి అపచారము చేయజాలు విదేశీయ ప్రభుత్వము తరుపున వ్రాయ వలసిన మాటలు వారి మానసవికసన [illegible] వారికి ఆనందము కలిగించి వారి మన్నన లకు వారి యనాదరణకును పాత్రు లగునట్లు "స్వతంత్ర" యను పేరుగల పత్రిక యందు వ్యాసము రచించుట న్యాయము గాదు. యిప్పుడు ఆ సేతు హిమాచల పర్యంతము ఘోరాతిఘోరముగ జరుగు నీ సత్యాగ్రహయుద్ధములచే అశాంతి వృద్ధియగుచున్నదా! ఎన్నడు 1897 వ సంవత్సరమున లోకమాన్య బాలగంగాధర తిలకు పై రాజద్రోహ నేరము మోపి చెర సాలకంపిరో అనాడే యీ దేశమునందంతట అశాంతి అంకురించినది. అందుకు బంగాళా విభజన తర్వాత లాలా లజపతి రాయి, అశ్వినీకుమారదత్తు, కృష్ణకుమార మిత్రుడు మొదలగు దేశనాయకుల ప్రవాస శిక్షలు, అటు తర్వాత ఐరోపా మహా సంగ్రామము వలన, ప్రపంచమున అన్ని జాతులలోను పుట్టించిన స్వాతంత్ర్యేచ్ఛ యీవల జలియన్ వాలాబాగు దురంత ములు అశాంతిని వేయి మడంగుల వృద్ధి జేసినది. స్వాతంత్ర్య సంగ్రామ [illegible] దర్బారు గోపాలబాను, దేశాయిగారు [illegible] మహారాజులగారు మొదలగు [illegible] [illegible] [illegible] సింహము లవపరిణామముగాని పై పసిను వారు చేసిన లాఠీ దెబ్బలను యీ దేశ మెన్నటికిని మరువజాలదు. ఎంతకాలము యిట్టి దురంతముల కడ లేక నిరంకుశ ముగ పాలించుటకు ప్రభుత్వమునకు అధి కారముండునో, ఎంతకాల మిట్టుండగ మును జరుగునట్లు చేయు శక్తి సామర్థ్య ములు భారతీయ ప్రజలకు కలుగకుండునో అంతవరకు యీ దేశమున అశాంతి విద్యు ల్లతగా విజృంభింపక మానదు. ప్రస్తుత మున జరుగుచున్న ఉప్పు సత్యాగ్రహము వలన అశాంతి కలుగుచున్నదట. మన రాష్ట్రము యొక్క తెలివితేటలు దయ [illegible] పద్ధతులు మారి మనంగినట్లు [illegible] మాన పోలీసువారు వారు నీరము [illegible] లేక నిరాయుధులైన ప్రజల [illegible] మోదిన లాఠీదెబ్బలు స్వతంత్ర సంపాదకు నికి ఆనంద జనకములై పరవశత్వ మొం దించినవి. 1921 లో అనేకుల సహా యమున కానివని సల్పసంఖ్యాకులు చేస్తు యున్న యీ యుద్ధము సాగిపోవ నెర దట. అనాడు 30 వేల చెరసాలల నేగి యుండి యీదినము మూడు లక్షల మంది అందున సంసిద్ధులై యున్నట్లు స్వాతంత్ర ప్రియులు మరుగరు కాబోలు. ఒక్క నెల్లూరు మండలమునందే ఒక్క నెల దిన ములలోపున 130 మంది వాలంటీర్లు మూలమూలల నుండి గ్రామముల నుండి వచ్చి యుండుటయైనను మీకు తెలియదా?

„స్వతంత్ర" వారికి ప్రస్తుత ముండిన సహాయోద్యమము నందు ఉన్నవి లేనివి దోషములే కనిపించుచున్నవి. కాని గుణము లొక్కటియైన కన్పడుట లేదు. ధైర్యము, త్యాగము, తేనివారు యీ శాంతి సమరమున చేరి పనిచేయుచుండిన మానె గాని యితరులు చేయు మహాకార్యముల చూచి సహింపజాలక నీతి మెపులు కావలె నని పలుచదనపు వాక్యములాడి, సత్యాగ్రహ వారికి సంజయు నిలుచు[illegible].

(Sd) [illegible]

—౦—

గోగులపల్లి ప్రస్తానము

25—4—30

ఈ దినము సాయంత్రము జిల్లా సూపరెంటెండెంటుగారు, సాల్టుకమీషనరుగారు, షుమారు 50 మంది పోలీసు సిబ్బందితోను, 40 మంది సాల్టు జవానులతోను, ఇతర జిల్లా పెద్ద ఉద్యోగస్థులతోను, గోగులపల్లిలో ఉప్పు కయ్యలు చేసిన స్థలమునకు పూరి వెలుపల నుండి జనములేక నిర్బంధముగ లాగుకవచ్చిరి. ఆసంగతి తెలిసి సత్యాగ్రహులను ఊరివారు [illegible] గుంపులుగా ఉప్పునీరు చేసి[illegible] షుమారు 2000 మంది వచ్చిరి. పోలీ[illegible] ఉప్పు కయ్యను త్రవ్వివేయుటకు [illegible]రలతోను, గడ్డపారలతోను వచ్చిరి నాయకులు ప్రక్క గ్రామమునకు వెళ్ళి యుండిరి నందున అటువంటి సత్యాగ్రహులు 20 మంది చేతులు పట్టుకొని కయ్యల చుట్టును నిలువబడిరి. ప్రజలు ఏకసహాయముగ రాగా పోలీసువారు ఆయుధముల చూపి ప్రజలను భయపెట్టిరి. అప్పుడు స్థానిక నాయకుడు ధర్మారెడ్డిగారు మరి యిద్దరును వాలంటీరులను సహాయపడిరి. నాయకులెవరని సూపరెంటెండెంటు అడుగగా నాయకులు లేరనుచు సూరి ఆదినారాయణయ్యగారు తానేనని నిలువబడిరి. పోలీసువారు దౌర్జన్యముగా సత్యాగ్రహులను తోసికొని పోయి కయ్యలను త్రవ్వసాగిరి, కొందరి వాలంటీర్లు కయ్యల మీద పండుకొనిరిగాని వారిని పోలీసువారు అవలకు దొర్లించివేసి కయ్యలను త్రవ్విరి.

ఇందు ప్రాముఖ్యత వహించిన ధర్మారెడ్డిగారిని మఱియిద్దరిని అధికారులు నోటీసులు లేకనే అరెస్టుచేసిరి. వాలంటీర్లు వెంటనే తమ్ములను కూడ అరెస్టు చేయుడనగా గాంధి నామస్మరణ పాటలు పాడసాగిరి, వెంటనే అరెస్టులు చాలించిరి.

తర్వాత పోలీసులును ప్రజలును నడువసాగిరి. అల్లూరు సమీపించునప్పటికి శ్రీ గోపాలరెడ్డిగారు ఎదురయిరి. వీరిని చూచిన తక్షణమే అరెస్టుగాబడిన వారి నందరిని వదలివేసిరి.

పౌరులు అమిత ఉత్సాహవంతులైయున్నారు. నూరులునూరులు గావచ్చి తిరుగ కయ్యలు చేయుటకు కృతనిశ్చయులైయున్నారు.

వాలంటీర్లకుగా వెలుపలనున్న వంది జనము పోలీసువారు సన్నీలతో పొడిచి విరగ దొబ్బివైచిరి.

—౦—

"జమీందారీ రైతు"

—:o:—

ఇది పదునాలుగు జిల్లాల యందలి రైతులకు ఉపయోగపడు వారపత్రిక గాన ప్రకటనకర్తలు యీపత్రికయందు ప్రకటించి గొప్పలాభముల బొందగలరు. (ఇందు రైతుల హక్కు బాధ్యతలు వ్యవసాయము, విద్య, ఆర్థికపరిస్థితులు వాని అభివృద్ధికి వలయు మార్గములు మున్నగు విషయములను గూర్చి చర్చించబడును. సంవత్సర చందా రు. 4 లు.)

—: ప్రకటన రేట్లు :—

పూర్తి పేజీ 1 సంవత్సరమునకు రు 360.
„ 6 మాసములకు రు 200.
„ 3 మాసములకు రు 110.
„ ఒకదఫా ప్రకటించుటకు రు 10.

ఒకకాలము 1 సంవత్సరమునకు రు 130.
„ 6 మాసములకు రు 70.
„ 3 మాసములకు రు 40.
} సగముకాలమునకు సగము రేటు.
„ ఒకదఫా ప్రకటించుటకు రు 3-8-0.

ఒక కాలములో 5 అంగుళములకు యెక్కువగా నుండి నెలరోజులు ప్రకటించు నెడల
దఫా 1-కి ... ... అం. 1-కి రు 0—4—6.
ఒకదఫా ప్రకటించుటకు మాత్రం ... ... అం. 1-కి రు 0—6—0.
5 అంగుళములకు తక్కువ యున్న యెడల ... అం. 1-కి రు 0—5—0.
ఒకదఫా ప్రకటించుటకు మాత్రము... ... అం. 1-కి రు 0—7—0.

కోర్టుల ములాకా ప్రకటనలు:— 1 కాలములో 5 అంగుళములకు 1 దఫాకు రు 4—0—0.
అంతకు హెచ్చునెడల పైదహా ప్రకారము రేటు ప్రకారం మొత్తం.

ఆఖరు పేజీ—పూర్తిపేజీకి:— 1 సంవత్సరమునకు రు 400.
6 మాసములకు రు 220.
3 మాసములకు రు 120.
దఫా 1 కి రు 12.

మరా:— దీర్ఘకాలపు ప్రకటనలకు ప్రత్యేక సౌకర్యములు కలుగచేయబడును.

వివరములకు ఈక్రింది చిరునామాకు వ్రాయవలెను.

మేనేజరు,
"జమీందారీ రైతు"
నెల్లూరు.

సంపాదకుడు ప్రకాశకుడు, నెల్లూరు వెంకటాచలం... సింహపురి ముద్రాక్షరశాలలో ముద్రింపబడినది 4-5-1930 నెల్లూరు.